# 12

# సిలువ: దాని ప్రాధాన్యత

*అది మధ్యాహ్న సమయమే అయినా అంతటను చీకటి అలుముకొని యున్నది, అసాధారణమైన రీతిలో అంధకారమయమమైనదిగా ఉన్నది – మరణము సంభవించుటతోడనే కారునలుపు మేఘాలు కమ్ముకొన్నాయి, గొల్గొతాలో జరుగుచుండిన రంగస్థల సన్నివేశము చూచుటకు దేవుడు నిరాకరించుచున్నాడు కాబోలు అను పరిస్థితి ఏర్పడింది. జనసమూహములు, బాధ మరియు భయముతో కూడిన అసౌకర్యమును కనుపర్చుచు మూలుగుచుండిన తమ పిల్లలతో, వారి ఇళ్లకు వెళ్లిపోయారు. మూడు సిలువల యొద్ద కాపలా కాయుచుండిన సైనికులు మాత్రమే మిగిలిపోయారు. ఒక సిలువ మీద ఒక నేరస్థుడు వ్రేలాడుచున్నాడు, శ్రమ మూలాన అతని ముఖము యొక్క అసలు రూపం మారిపోయి మరొక రూపం వచ్చింది, బాధను భరించలేక కేకలువేయుచున్నాడు, తన విధిని శపించుకొనుచున్నాడు, ఆయన అమాయకుడని తన ఆక్షేపణను తెలియజేసికొనుచున్నాడు, మధ్యలో నున్న సిలువ గూర్చి ద్వేషపూరితమైన వ్యాఖ్యానము మరియు ఎగతాళి చేయుచున్నాడు. మరొక ప్రక్కన తన తలపై ఒక ముళ్లకిరీటం ధరించినవాడు వ్రేలాడుచున్నాడు, అతని ముఖంలో వేదనతో కూడిన తీవ్రమైన బాధ కనబడుచున్నది, తనను తాను బిగుతుగా చేసికొని భయంకరమైన స్వరంతో కేకవేస్తున్నాడు, "నా దేవా, నా దేవా, నన్నెందుకు చెయ్యి విడిచితివి?" (మార్కు 15:34). కానీ పరలోకము నుండి ఎటువంటి ప్రతిస్పందన రాలేదు. క్షణాలు బలవంతంగా దొర్లిపోతున్నాయి, చిట్టచివరకు అత్యున్నతమైన నిబ్బరముగల నమ్మకముతో, ఆకాశమువేపు కన్నులెత్తి, "తండ్రీ, నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాను" అని చెప్పుచున్నాడు (లూకా 23:46), అలా చెప్పి తన అసువులు బాసాడు.*

గొల్గొతాపై నుండిన మూడు సిలువలలో యేసు సిలువ మధ్యలో ఉండినది, గనుక ఈనాడు ఆయన మరణము ప్రాధాన్యతను సంతరించుకొన్నదైయున్నది. మానవీయ నాటకంలో యేసు ప్రధాన పాత్రను పోషిస్తున్నాడు. ఆయనకు ముందుగా సంభవించిన సంఘటనలన్నియును ఆయనకు సంబంధించిన రీతిలోనే – "క్రీస్తు పూర్వము" అని తేదీలు వ్రాయబడుచున్నవి.[1] క్రీస్తును వారి స్వరక్షకునిగా అంగీకరించనివారు సహితము వారి ఉత్తరప్రత్యుత్తరములలో తేదీని వ్రాయునప్పుడు, "ప్రభువు సంవత్సరము 2011," అని వ్రాస్తారు ఏలయనగా ఇది "ఎ. డి.,"కి లాటిన్ భాషలో *anno Domini* అను భావమై యున్నది.

క్రీస్తు జీవితంలో, సిలువ ప్రాధాన్యమై యుండినది. ఆయనకు "యేసు" అను పేరు పెట్టబడినది ఏలయనగా ఆయన రక్షకుడై యుండవలసి యుండినది, కానీ ఆయన మరణించినప్పుడు మాత్రమే రక్షకుడయ్యాడు. ఆయన "పైకెత్తబడును" అనియు అందరిని ఆయన యొద్దకు ఆకర్షించుకొనుననియు తన పరిచర్యను ప్రారంభించిన తొలి రోజుల్లో ఆయనే ప్రకటన చేసాడు (యోహాను 3:14, 15). ఆనాడు ఆయన తన సిలువ మరణము గూర్చి మాటలాడుచుండెను. యేసు మరణించుటకు పుట్టాడు. ఆయన ఒక మంచి మాదిరిని చూపించి మనము ఎలా జీవించాలో ఉపదేశించాడు, కానీ ఆయన మన పాపముల నిమిత్తము

మరణించుట ఆయన ఇహమునకు ఏతెంచుటలో గల ప్రాథమిక ఉద్దేశమై యుండినది.

యేసు జీవితమునందు సిలువ ప్రధాన సంఘటనయై యున్నది. అతని చరిత్రయందంతటను ప్రధాన పాత్రను వహించినది. అలెగ్జాండర్ మెక్‌లారెన్, "క్రీస్తు నరావతారము మరియు ప్రభువు సిలువ మరణము యుగములన్నిటి యందును సంభవించిన సంఘటనలలో కీలకమై యున్నది" అని చెప్పాడంటే ఆశ్చర్యము లేదు. ఇదే విధంగా క్రైస్తవత్వములకు సిలువ ప్రాధాన్యమైనదై యున్నది.

## పరిశుద్ధ బైబిల్ కథలోని మూలాంశము

పరిశుద్ధ బైబిల్, వాస్తవానికి, ఒక్క గ్రంథమై యున్నది. అది, దాని పేరులో గల అంతర్భావమును అనుసరించి, "ఈ (నిర్దిష్టముగ) గ్రంథము" అయియున్నది. *పరిశుద్ధ బైబిల్ ఒక్క ఇతివృత్తమును కలిగియున్నది; అది ఒక్క కథను చెప్పుచున్నది.* మానవాళి విమోచనము దాని ఇతివృత్తమై యున్నది, క్రీస్తు దాని ముఖ్య పాత్రయై యున్నాడు, మరియు సిలువ మరణము దాని ముఖ్య సంఘటనయై యున్నది.

మానవుడు సృష్టించబడి పరదైసులో ఉంచబడినాడని పరిశుద్ధ బైబిలులోని ప్రారంభ అధ్యాయాలు నివేదించుచున్నవి. ఆ తరువాత మానవుడు పాపం చేసాడు గనుక ఏదేను వనములో నుండి వెలివేయబడినాడు, మరియు వాని విమోచన గూర్చిన సుదీర్ఘమైన కథ – మార్గము తప్పి ఆయన నుండి దూరమైపోయిన మానవున్ని మరలా ఆయన యొద్దకు తీసికొని రావలెనను దేవుని ప్రణాళిక గూర్చిన కథ – మొదలయ్యింది. నీతిమంతుడైన నోవహును జలప్రళయము నుండి దేవుడు కాపాడాడు. అతని సంతానము ద్వారా సమస్త జనాంగములు ఆశీర్వదింపబడునట్లు దేవుడు అబ్రాహామును పిలిచాడు. దేవుడు అబ్రాహాము వంశస్థులను కాపాడి సంరక్షించాడు, చివరకు ఆయన అబ్రాహామునకు ఇచ్చిన వాగ్దానమును నెరవేర్చుటకు వారిలో నుండి ఒక జనాంగమును – ఇశ్రాయేలును, హెబ్రీయులను – లేవదీసాడు. ఈ జనాంగమునకు ఆయన ఒక శాసనమును ఇచ్చి క్రీస్తు, కన్యకకు జన్మించి, మరణించుటకై వచ్చునంతవరకు దానిని భద్రపర్చాడు. క్రీస్తు మరణించి, పాతిపెట్టబడి, పునరుత్థానుడై, ఆరోహణమైన తరువాత, సంఘము సంస్థాపింపబడినది. సువార్త ప్రబోధింపబడినది, దానిని అంగీకరించిన ప్రజలు రక్షింపబడుచు క్రీస్తు సంఘములోనికి చేర్చబడుచుండిరి. ఆ తరువాత. క్రొత్త నిబంధన పత్రికల ద్వారా, ఆ క్రైస్తవులు ఎలా జీవించాలో ఉపదేశింపబడిరి. చివరకు, రానైయుండిన యుగములలో సంభవింపనై యుండిన సంఘటనల గూర్చి ఒక దర్శనము యోహానునకు ఇవ్వబడినది. ప్రకటన గ్రంథం విమోచింపబడిన మానవాళి గూర్చిన ఒక దర్శనముము పూసగ్రుచ్చినట్లు వివరించుచున్నది, మానవుడు మరొక పర్యాయము దేవుని సహవాసములోనికి చేరాడు, వాడు పతనమైన చోటు నుండి లేవదీయబడి ఉన్నతమైన స్థానమునకు హెచ్చింపబడినాడు. బైబిలు చెప్పే కథ ఇదే.

ఈ కథలో, ఆరంభము నుండి అంతము వరకు కూడ సిలువ ప్రధానమైనదిగా కనబడుచుండును:

- అది సర్పము స్త్రీ సంతానమును మడిమె మీద కొట్టునప్పుడు, స్త్రీ సంతానము సర్పమును దాని తల మీద కొట్టుట ఉపయోగకరమైన ఉపకరణమై యుండినది

(ఆదికాండము 3:15).

- అది అబ్రాహాము సంతానము ద్వారా భూలోకమందలి సమస్త జనములు ఆశీర్వదింపబడుటకు ప్రయోజనకరమైన సాధనమై యుండినది.
- అది జంతువుల బల్యర్పణల ఛాయ చేత చిత్రీకరింపబడిన వాస్తవికతయై యుండినది. పాత నిబంధన నియమము ప్రకారము సంహరింపబడిన ప్రతి గొఱ్ఱె పిల్ల దేవుని గొఱ్ఱెపిల్లను, ప్రజలందరును చేసిన పాపముల నిమిత్తము – పాత మరియు క్రొత్త నిబంధనల నియమము ప్రకారము – వధింపబడిన దేవుని గొఱ్ఱె పిల్లను, సూచించుచుండిన ఒక చిత్రమై యుండినది.
- అది పాత నిబంధన ప్రవచనంల నెరవేర్పై యుండినది. "మన యతిక్రమ క్రియలనుబట్టి అతడు గాయపరచబడెను" మరియు "మన దోషములనుబట్టి నలుగగొట్టబడెను" అని యెషయా ప్రవక్త రచించినప్పుడు ఆయన సిలువ గూర్చి వ్రాయుచుండెను.
- అది క్రీస్తు జీవితంలో ఒక అత్యంత ప్రాముఖ్యమైన సంఘటనయై యుండెను. సువార్త రచయితలు క్రీస్తు జీవితములోని ఇతరమైన ఏ సందర్భమునైనను లేక సంఘటననైనను వర్ణించుటకు అవసరమైన అధ్యాయాల కంటె ఎక్కువ అధ్యాయాలు యేసు యొక్క ఇహలోక పరిచర్యలోని చివరి వారములో సంభవించిన సంఘటనలు మరియు ఆయన సిలువ మరణము గూర్చి చెప్పుటకు అవసరమయ్యాయి.
- అది క్రొత్త నిబంధన సువార్తికుల సందేశము యొక్క భారమై యుండినది మరియు క్రొత్త నిబంధన రక్షణ సాధనమై యున్నది.
- అది పరలోకమునకు వెళ్లు మార్గము యొక్క ప్రవేశ ద్వారమై యున్నది. రక్షింపబడినవారి లెక్కింపజాలని గొప్ప సమూహము, అందరు తెల్లని వస్త్రములు ధరించుకొనినవారు, గొఱ్ఱెపిల్ల సింహాసనము చుట్టు నున్నవారు, దేవునిని రాత్రింబగళ్లు స్తుతించుచుండినవారిని గూర్చి, ప్రకటన గ్రంథం చిత్రీకరించుచున్నది. వీరందరెవరు? జవాబు: "వీరు మహా శ్రమల నుండి వచ్చినవారు, గొఱ్ఱెపిల్ల రక్తములో తమ వస్త్రములను ఉదుకుకొని వాటిని తెలుపుచేసికొనిరి" (ప్రకటన 7:14).

పరిశుద్ధ బైబిలులోని మొదటి కథ మొదలుకొని చివరి కథ వరకు, సిలువయే ప్రధానాంశమై యున్నది.

### మన సువార్త ప్రకటనలోని ప్రధానాంశము

క్రొత్త నిబంధన కాలములో, సువార్త ప్రకటనలో సిలువ ప్రదానాంశమై యుండినది. పెంతెకొస్తు దినాన, యేసు గూర్చి ప్రసంగించుచుండిన పేతురు, "*మీరు సిలువవేసిన యీ యేసునే* దేవుడు ప్రభువుగాను క్రీస్తును నియమించెను. ఇది ఇశ్రాయేలు వంశమంతయు రూఢిగా తెలిసికొనవలను" అని చెప్పుచూ తన ప్రసంగమును ముగించాడు (అపొస్తలుల కార్యములు 2:36). "నేను యేసు క్రీస్తును, *అనగా సిలువవేయబడిన యేసు క్రీస్తు* తప్ప మరి దేనిని మీ మధ్య నెరుగకుందనని నిశ్చయించుకొంటిని" అని పౌలు వ్రాస్తున్నాడు (1 కొరింథీయులకు 2:2).

మనము, కూడ, మన ఉపదేశముల యందు సిలువను అన్ని విషయములకు ముందుంచుచున్నామని రూఢిపర్చుకొనవలెను. అందువలన కలుగు ప్రయోజనములు రెండు విధములై యున్నవి. (1) *మనము రక్షించు సందేశమును ప్రకటించుదుము.* "ఏలయనగా సిలువను గూర్చిన వార్త నశించుచున్నవారికి వెఱ్ఱితనము, కాని రక్షింపబడుచున్న మనకు దేవుని శక్తి" (1 కొరింథీయులకు 1:18). (2) *మనము కార్యసాధకమగు ఒక సందేశమును ప్రబోధించుదుము.* పెంతెకొస్తు దినాన పేతురు సిలువను ప్రకటించినప్పుడు, శ్రోతలు వారి "హృదయములో నొచ్చుకొని, 'సహోదరులారా, మేమేమి చేతుమని' పేతురును మిగతా అపొస్తలులను అడిగిరి" (అపొస్తలుల కార్యములు 2:37). సిలువను గూర్చిన ప్రకటన వారి పాపముల గూర్చి వారిని ఒప్పించి వారు లోబడునట్లు చేసినది. సిలువ ప్రకటన నేడు సహితము అదే ప్రభావము కలిగియుండును.

"సిలువను గూర్చిన వార్త" ఏమైయున్నది? అది యేసు సిలువ మీద మరణించుటను గూర్చిన కథను చెప్పుటయై యున్నది, కానీ అది అంతటితో ముగియదు. దానిలో సిలువకు సంబంధించిన దానంతటి గూర్చిన ప్రకటించుటయై యున్నది: ప్రభు భోజనం ... . బాప్తిస్మము ... సంఘము ... నూతన నిబంధన.

గనుక మనము సిలువను ప్రకటించుదము! అదే మన సందేశములలోని ప్రధానాంశమై యుండునట్లు చూచుకొందాము! సిలువకు సంబంధించిన ప్రతి విషయాన్ని ప్రకటించుదము; మనము ఈ పని చేయునప్పుడు, ఈ సంబంధమును సామాన్యమైనదానిగా ఉంచుదము. పౌలు వలె, మనము కూడ "యేసు క్రీస్తును, అనగా సిలువవేయబడిన యేసు క్రీస్తును" తప్ప మరి దేనిని ఎరుగకుండునట్లు రూఢిపర్చుకొందము.

## మన రక్షణకు కేంద్రము

పరిశుద్ధ బైబిలు కథ మానవాళి విమోచనార్థమైన దేవుని ప్రణాళికను గూర్చిన కథయై యున్నది. ఈ కథలో సిలువ ప్రాధాన్యమైన అంశమై యున్నది ఏలయనగా మానవునికి విమోచన కలుగజేయుటకు దేవుడు దానిని ఉపయోగించాడు.

సిలువను చుట్టుముట్టి యున్న అనేక వర్ణనలు రక్షణ గూర్చి మనకు గుర్తుచేయును:

- యేసు మేకులతో సిలువకు కొట్టబడక మునుపు, ఆయన అదివరకే బరబ్బా అతని మరణము నుండి తప్పించుకొను సాధనమై యుండెను. మనము, కూడ, క్రీస్తు మన నిమిత్తము మరణించాడు గనుక మరణమును తప్పించుకొనగలము.
- యేసు, "తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు; గనుక వీరిని క్షమించుము" అని ప్రార్థించాడు (లూకా 23:34), మన రక్షకుడు మనలను మరియు వారిని సహితము క్షమించుటకు ఇష్టపడుచున్నాడని మనకు గుర్తుచేయుచున్నాడు.
- రెండవ దొంగతో, యేసు, "నేడు నీవు నాతో పరదైసులో నుందువు" అని చెప్పాడు (లూకా 23:43), మనము ఆయన వైపు విశ్వాసము మరియు విధేయతతో తిరిగినట్లయితే, ఆయన మనలను కూడ రక్షిస్తాడు.
- ఆయన మరణించుచుండినప్పుడు, "తండ్రీ, నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాను" అని పలికాడు (లూకా 23:46). ఆయన మరణించాడు

గనుక, మనము కూడ అదే విధముగా మన మరణ సమయములో మన ఆత్మలను దేవునికి అప్పగించుకొనవలెను.

- ఆయన మరణించుచుండినప్పుడు, ఆయన తల, వీపు, హస్తములు మరియు పాదములలో నుండి రక్తము చిందినది. ఆయన మరణించిన పిదప, సైనికుడొకడు ఆయనను ప్రక్కలో పొడిచినప్పుడు, రక్తము మరియు నీళ్లు కారినవి (యోహాను 19:34). రక్తము మన ఆత్మలను కడుగుకొనుటకు అందుబాటులో నున్న ఒకే ఒక సాధనమై యున్నది.
- యేసు మరణించినప్పుడు, చివరకు పరలోకమునకు మార్గము సరాళము చేయబడినదని సూచించుచూ, దేవాలయపు తెర పైనుండి క్రిందికి రెండుగా చినిగినది.

సిలువ మీద ఆశ్చర్యజనకమైన సంఘటన ఏదో, మనకు రక్షణ తెచ్చునది ఏదో సంభవించుచుండినదని ఈ సంఘటనలు చాటి చెప్పుచున్నవి.

రక్షణను నిజముగా సిలువ కలుగజేయదు. యేసు, "ఇది నా రక్తము, అనగా పాపక్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందింపబడుచున్న నిబంధన రక్తము" అని సెలవిచ్చాడు (మత్తయి 26:28). పౌలు, "కాబట్టి ఆయన రక్తము వలన ఇప్పుడు నీతిమంతులముగా తీర్చబడి, మరింత నిశ్చయముగా ఆయన ద్వారా ఉగ్రతనుండి రక్షింపబడుదుము" అనియు (రోమీయులకు 5:9); "దేవుని కృపామహదైశ్వర్యమునుబట్టి ఆ ప్రియునియందు ఆయన రక్తము వలన, మనకు విమోచనము, అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగయున్నది" అని చెప్పుచున్నాడు (ఎఫెసీయులకు 1:7). క్రీస్తు "తన రక్తము వలన మన పాపముల నుండి మనలను విడిపించెను" అనియు (ప్రకటన 1:6) మరియు "గొఱ్ఱెపిల్ల రక్తములో తమ వస్త్రములను ఉదుకుకొని వాటిని తెలుపు చేసికొని వారు రక్షింపబడినవారై యున్నారు" అనియు యోహాను ఘోషించాడు (ప్రకటన 7:14).

మనము యేసు రక్తము చేత ఎప్పుడు రక్షింపబడుతాము? ఈ క్షణం ఎలాంటిదో ఈ క్రింది పాటలోని చక్కగా వర్ణింపబడి యున్నది:

ఇమ్మానుయేలు రక్తము,
ఇంపైన యూటగు;
ఓ పాపి! యందు మున్గుము,
పాపంబు పోవును.[2]

పెంతెకొస్తు దినాన సువార్త సందేశము విన్న తరువాత ప్రతిస్పందించిన అపరాధ భావము కలిగియుండిన అనేకులవలెనే మనము కూడ సువార్త సందేశమునకు నిశ్చయాత్మకముగా ప్రతిస్పందించినప్పుడు మనము క్రీస్తు రక్తము చేత రక్షింపబడుదుము. వారు క్షమింపబడవలెనని క్రీస్తు ప్రార్థించాడు. ఏదిఏమైనా, క్రీస్తు మరణించిన ఏబది దినముల తరువాత, పెంతెకొస్తు దినము వచ్చినప్పుడు, వారు యింకను క్షమింపబడలేదు; వారు యింకను క్రీస్తును చంపారను దోషభావముగలవారై యుండిరి. వారు, "సహోదరులారా, మేమేమి చేతుము?" అని ఆతురతతో కేకవేయుట ద్వారా వారు క్రీస్తు మరణము ద్వారా లభించు రక్షణ కొరకు

వెదకుచుండినవారయ్యారు. వారు, “మేము క్రీస్తు రక్తము చేత ఎలా కడుగబడగలము?” అని అడుగుచుండిరి.

అందుకు పేతురు, “మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు” అని సమాధానం ఇచ్చాడు (అపొస్తలుల కార్యములు 2:38). పాపులైయుండిన వీరు విశ్వసించారు, ఆ తరువాత, వారు మారుమనస్సు పొంది క్రీస్తు రక్తము ద్వారా కలుగు పాపక్షమాపణ పొందుటకు బాప్తిస్మము పొందాలి.

ఇది రోమీయులకు 6:3, 4లో వ్రాయబడి యున్న సత్యముతో శ్రావ్యమైన క్రమములో ఉన్నది:

> ... క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనుకి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా? కాబట్టి తండ్రి మహిమ వలన క్రీస్తు మృతులలోనుండి యేలాగు లేపబడెనో, ఆలాగే మనమును నూతన జీవము పొందినవారమై నడుచుకొనునట్లు, మనము బాప్తిస్మము వలన మరణములో పాలుపొందుటకై ఆయనతో కూడా పాతిపెట్టబడితిమి.

మనము క్రీస్తు మరణములోనికి బాప్తిస్మము పొందితిమి, గనుక ఆయన మరణము ద్వారా మనము రక్షింపబడితిమి. మనము బాప్తిస్మము ద్వారా ఒకసారి ఆయనతో కూడ లేపబడినప్పుడు, మనము నూతన జీవమును పొందుకొందుము. అప్పుడు, కచ్చితంగా, గొఱ్ఱెపిల్ల రక్తము చేత రక్షింపబడుటకు బాప్తిస్మము అవసరమైయుండును.

“గనుక నీవు తడవుచేయుక, లేచి ఆయన నామమునుబట్టి ప్రార్థనచేసి, బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగివేసికొనుము” అని అననీయ సౌలుతో చెప్పినట్లు అపొస్తలుల కార్యములు 22:16లో వ్రాయబడి యున్నది. పాపములు క్రీస్తు రక్తము చేత కడుగబడినప్పుడు, గొఱ్ఱెపిల్ల రక్తములో కడుగబడిన దానిలోని భాగంగా బాప్తిస్మము పొందుట అవసరమై యుండును (ప్రకటన 1:5; KJV).

గొఱ్ఱెపిల్ల రక్తము చేత నీవలే రక్షింపబడుదువు? క్రీస్తు రక్తము చేత రక్షింపబడునట్లు క్రొత్త నిబంధన కాలములోని ప్రజలు చేసినట్లే చేయుట ద్వారా నీవు రక్షింపబడుదువు: వారు క్రీస్తునందు విశ్వసించారు, వారి పాపముల గూర్చి పశ్చాత్తాపపడ్డారు, వారి విశ్వాసమును ఒప్పుకొన్నారు, ఆ తరువాత పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందారు. బాప్తిస్మము పొందిన తరువాతనే – బాప్తిస్మము పొందక మునుపు కాదు – వారు యేసు మరణము ద్వారా సమకూర్చబడిన ప్రయోజనములు పొందుకొన్నారు.

## మన జీవితముల దృష్టి కేంద్రీకరణము

యేసు ఆయన ఉపదేశములలో సిలువ విషయమై బహు గొప్పగా నొక్కివక్కాణించాడు. “నన్ను వెంబడింపగోరువాడు, తన్నుతాను ఉపేక్షించుకొని, తన సిలువనెత్తికొని నన్ను వెంబడింపవలెను” అని ఆయన సెలవిచ్చాడు (మత్తయి 16:24). ఆది క్రైస్తవులు వారి సిలువను క్రీస్తు సిలువతో సమానముగా ఎంచారు. “నేను క్రీస్తుతో కూడ సిలువ వేయబడి యున్నాను; ఇకను జీవించువాడను నేను కాను, క్రీస్తే నాయందు జీవించుచున్నాడు” అని వారు అన్నారు (గలతీయులకు 2:20ఎ). వారు “భూలోకమును తలక్రిందులు చేసారు”

(అపొస్తలుల కార్యములు 17:6; KJV). ఏలయనగా వారు ఉత్సుకతతోను అంకితభావముతోను క్రీస్తు కొరకు మండుచుండునట్లు సిలువ వారి హృదయములలో మండుచుండిన అగ్నియై యుండినది.

*సిలువ వారి జీవితముల కేంద్రమై యుండినది గనుక, వారు పవిత్రతకు ఎంతో విలువనిచ్చారు.* వారు “ఇహలోక మాలిన్యము తమకంటకుండా చూచుకొన్నారు (యాకోబు 1:27; KJV). వారి ఆత్మలు క్రీస్తు రక్తము చేత కడుగబడినవై యుండినవి; వారు తమ్మును తామి పవిత్రులుగా ఉంచుకొనవలెనని ఆశించారి.

*సిలువ వారి జీవితముల కేంద్రమై యుండినది గనుక, వారు వినయముగల, విధేయతగల, మరియు పరిచర్యచేయు జీవితములు జీవించారు.* వారి నిమిత్తము క్రీస్తు సిలువ మీద ఒక మాదిరి చూపించాడు; గనుక వారు ఆ మాదిరిని అనుసరించుటకే ఆతురపడినారు. సమస్త మానవుల రక్షణ నిమిత్తము క్రీస్తు మరణించాడు గనుక, పరులకు ఉపచారం ఒనర్చవలెననుదే వారి లక్ష్యమై యుండినది. క్రొత్త నిబంధన క్రైస్తవులకు, మిషనుల ద్వారా చేయబడు సేవ, వ్యక్తిగత పవిత్రత, మరియు ఉపచారము చేయు జీవితముల నిమిత్తము సిలువయే వారి ప్రోత్సాహకమై యుండినది.

*సిలువ వారి జీవితముల కేంద్రమై యుండినది గనుక, వారు సువార్త ప్రకటించారు.* వారు ఎక్కడికి వెళ్లినను, మన పాపములను క్షమించు నిమిత్తము మరణించిన క్రీస్తు సువర్తమానము ప్రకటించారు. సిలువను గూర్చిన సమస్త మానవాళి యొక్క అపరాధత్వమును చాటిచెప్పినది; అట్లయినను, అదే సమయంలో, అదొక నిరీక్షణను కూడ ప్రకటించినది. సిలువ వారిని రక్షించినది; వారు ఇతరులను రక్షణలోనికి నడిపించునట్లు వారిని ప్రోత్సాహించినది. ఇంతేగాక, ఇతరులు రక్షింపబడగల మార్గమును కూడ చూపించినది.

మొదటి శతాబ్దము నాటి క్రైస్తవుల జీవితాల్లో ఉండిన రీతిగానే, నేడు మన జీవితాల్లో కూడ సిలువ కేంద్ర స్థానము వహించియుండవలెను. మనము ప్రకటించవలసినది సిలువయే మరియు మనము ఉపదేశించవలసినది కూడ సిలువయే, గనుక మనము సిలువ ఉపదేశములను అభ్యసించుచుండవలెను. సిలువ నిజముగా మన జీవితాల్లో కేంద్ర స్థానమును వహించినదై యున్నట్లయితే, మనమేం చేస్తాము? (1) మనలను పవిత్రులుగా చేయుటకే క్రీస్తు మరణించాడని అర్థంచేసికొని మనము మరి ఎక్కువ పవిత్రులముగా ఉండుటకు ప్రాకులాడుదుము. (2) సిలువపై క్రీస్తు మన కొరకు విధేయత గూర్చిన ఒక గొప్ప మాదిరిని చూపించాడు గనుక మనము విధేయులమై యుందుము. (3) క్రీస్తు మనలను మాత్రమేగాక ఇతరులను సహితము రక్షించవలెనను ఉద్దేశముతో మరణించాడు, గనుక మనము సువార్తను ప్రకటంచుటకు ఆతురుతపడుచుందుము. (4) ఆయన మన కొరకు తన సమస్తమును అర్పించాడు, గనుక మనము క్రీస్తుకు మరి ఎక్కువ అర్పించుకొనుచుందుము. క్రీస్తు సిలువ మీద ప్రదర్శించిన అబ్బురపరచునదియు, దైవీకమైనదియునైన ప్రేమ నిజముగా “నా యావజ్జీవమును” కోరుచున్నది.[3]

## ముగింపు

నీవు నీ జీవితంలో సిలువకు కేంద్రస్థానాన్నిచ్చెదవా? అలా చేయుటకు, సిలువ నీకు అక్షరాలా నిజమైనదై యుండవలెను. నీ హృదయము మరియు నీ మనస్సులో, యేసుతో కూడ

కలువరి గిరికి ఒకసారి పయనించుము. ఆయన వీపుపై మరలా మరలా బాదబడుచున్న కొరడా దెబ్బల శబ్దమును వినుము. సిలువ భారమునుబట్టి ఆయనతో కూడ తూలి తొట్రిల్లుము. కిరీటము యొక్క ముళ్లు గుచ్చుకొనబడుచుండుట వలనను, ఆయన చేతులు మరియు కాళ్ల గుండా దిగగొట్టబడిన మేకుల వలనను కలుగుచుండిన భయంకరమైన బాధ ఎలా ఉంటుందో అనిభవించి చూడుము. ఆయన అనుభవించిన సిలువ వేడిని మరియు అసౌకర్యమును మరియు ఆవేదనను ఒకసారి అర్థంచేసికొనుము; దాని వలన కలుగు నొప్పి ఎలా ఉంటుందో ఊహించుకొనుము. ఆయన మరణించుచు చిందించిన రక్తమును తాకుము. నీవు యేసుతోకూడ గొల్గొతాకు వెళ్లినప్పుడు, సిలువ నీకు నిజమౌతుంది.

ప్రతి క్రైస్తవ విశ్వాసి తన జీవితంలో సిలువను కేంద్రంగా చేసికొనినట్లయితే క్రీస్తు సంఘము ఎంతో గొప్ప కార్యములను సాధించును కదా! మనము భూలోకమును మరొక పర్యాయము తలక్రిందులు చేయగలము! “క్రీస్తు యోధులారా, యుద్ధమాడుడీ, క్రీస్తు సిల్వ మీరు పట్టి గెల్వుడీ” అని మనము చాలినంత ఒప్పింపుతో గానము చేయగలము.[4] దేవుని శక్తిమంతమైన యోధులముగా మనమెప్పుడైనను కలలు కనిన వాటి కంటె అతి గొప్ప విజయముల దిశగా మనము ముందుకు సాగిపోగలము!

---

సూచనలు

[1]క్రీస్తుకు ఇటువంటి శ్రద్ధాంజలిని ఘటించకూడదను ఉద్దేశముతో, కొందరు పండితులు సుపరిచితమైన “B.C.” (“before Christ”) మరియు “A.D.” (*anno Domini,* Latin for “in the year of the Lord”) అని వ్రాయుటకు బదులుగా “B.C.E.” (“before the Common Era”) అనియు C.E. (“Common Era”) అనియు వ్రాస్తుంటారు. ఎలా వ్రాసినా, తేదీలను వ్రాయు పద్ధతి సుమారు క్రీస్తు పుట్టిన నాటి నుండి వెనకకు లెక్కపెట్టుచున్నది మరియు ముందుకు లెక్కపెట్టుచున్నది. (తేదీలను వ్రాయు పద్ధతి ప్రపంచంలో ఏదో మరొకటి కూడా నేడు వాడుకలో ఉన్నది.) [2]William Cowper, “There Is a Fountain,” *Songs of Faith and Praise*, comp. and ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishing Co., 1994). [3]Isaac Watts, “When I Survey the Wondrous Cross (“మహోత్కృష్టమైన నా ప్రభు, విచిత్ర సిల్వ జూడ నా”),” *Songs of Faith and Praise,* comp. and ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishing Co., 1994). [4]Sabine Baring-Gould, “Onward, Christian Soldiers” (“క్రీస్తు యోధువారా, యుద్ధమాడుడీ”), *Songs of Faith and Praise,* comp. and ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishing Co., 1994).